

# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి గురువారం 01-01-2026 సంపుటి : 07 సంచిక 232 పేజీలు : 8 వెల : రూ 3-00


# ట్రైనీ కానిస్టేబుళ్లకు చంద్రబాబు గుడ్ న్యూస్..!




## కొత్త ఏడాది వేళ జీవో జారీ..!

ఏపీలో శిక్షణలో ఉన్న కానిస్టేబుళ్లకు కొత్త ఏడాది వేళ కూటమి సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. గతంలో ఇచ్చిన హామీని అమలు చేస్తూ ఇవాళ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో కొత్త ఏడాదిలో వారు శిక్షణను మరింత సంతోషంగా పూర్తి చేసుకునేందుకు వీలు కలగబోతోంది. అలాగే విధుల్లోకి చేరకముందే వారికి ఉత్సాహం లభించనుంది. ఈ మేరకు ప్రభుత్వం ఇవాళ స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసింది. శిక్షణకు ఎంపికైన కానిస్టేబుళ్లకు ఇచ్చే స్టయిఫండ్ ను పెంచుతామని ఇప్పటికే సీఎం చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. ఈ ప్రకటన మేరకు శిక్షణలో ఉన్న కాబోయే కానిస్టేబుళ్లకు ప్రస్తుతం ఉన్న రూ. 4500 స్టయిఫండ్ కాస్తా 12 వేల రూపాయలకు చేరబోతోంది. గతంలో 2008లో 3 వేలుగా ఉన్న స్టయిఫండ్ కాస్తా 4500కు పెంచారు. ఇప్పుడు దాన్ని 12వేలకు పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని అమల్లోకి తెస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ట్రైనింగ్ లో ఉన్న కానిస్టేబుళ్లకు ఈ పెంపు వర్తింపచేస్తూ తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డీజీపీకి ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందాయి. దీంతో ఈ పెంపును తక్షణం అమల్లోకి తీసుకురాబోతున్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో శిక్షణలో ఉన్న కానిస్టేబుళ్లకు జనవరి 1 న ఇచ్చే స్టయిఫండ్ లో ఈ పెంపు అమలు చేయబోతున్నారు. ఇక్కడి నుంచి ప్రతీ నెలా వారికి 12 వేల రూపాయలు స్టయిఫండ్ గా అందబోతోంది.


# జనవరి 8న ఏపీ కేబినెట్ భేటీ





అమరావతి, డిసెంబర్ 31: కొత్త సంవత్సరంలో ఏపీ మంత్రి మండలి సమావేశం తేదీ ఖరారైంది. జనవరి 8న ఏపీ కేబినెట్ భేటీ జరుగనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఉదయం 10:30 గంటలకు సమావేశం జరుగనుంది. ఈ సమావేశంలో చర్చించాల్సిన అంశాలకు సంబంధించి ఆయా శాఖలు తమ ప్రతిపాదనలను జనవరి 6వ తేదీ సాయంత్రం 4:00 గంటలలోపు సమర్పించాలని మెమో జారీ చేశారు. నిర్ణీత గడువులోగా ప్రతిపాదనలు అందజేయాలని అధికారులకు సూచించారు. కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉండటంతో, శాఖల నుంచి వచ్చే ప్రతిపాదనలపై ప్రభుత్వం దృష్టి సారించినట్లు తెలుస్తోంది. గత సమావేశాల్లో అమలు చేసిన పథకాలపై సమీక్ష, భవిష్యత్ పెట్టుబడుల ప్రణాళికలు, ప్రధాన సదుపాయాల అభివృద్ధి, విద్యా, రోడ్లు, రవాణా, పెట్టుబడుల ప్రోత్సాహం వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. విభాగాల ప్రతిపాదనల ఆధారంగా కేబినెట్ సమావేశంలో ముఖ్య నిర్ణయాలు తీసుకునే ఛాన్స్ ఉన్నట్లు సమాచారం. కొత్త ప్రాజెక్టుల అనుమతులు, కీలక పదవుల నియామకాలు తదితర అంశాలపై సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# జపాన్‌ను దాటేసిన భారత్..



## నాల్గవ అతి పెద్ద దేశంగా..

అభివృద్ధి విషయంలో భారత్ అగ్ర దేశాలతో పోటీ పడుతోంది. గ్రాస్ డొమస్టిక్ ప్రాడెక్ట్(జీడీపీ) విషయంలో ఇప్పటికే జపాన్‌ను వెనక్కు తోసేసింది. నాల్గవ అతి పెద్ద దేశంగా నిలిచింది. భారత్ జీడీపీ 4.18 ట్రిలియన్ డాలర్లుగా ఉంది. మొదటి మూడు స్థానాల్లో అమెరికా, చైనా, జర్మనీ దేశాలు ఉన్నాయి. భారత్ 2030 నాటికి జర్మనీని దాటేసి మూడో స్థానంలో నిలిచే అవకాశం ఉంది. 2025 - 2026 సెకండ్ క్వార్టర్‌లో భారత రియల్ జీడీపీ 8.2కు చేరింది. అంచెలంచెలుగా ముందుకు దూసుకు వెళుతూనే ఉంది. 2030 నాటికి భారత జీడీపీ 7.3 ట్రిలియన్ డాలర్లకు చేరే అవకాశం ఉందని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుతం మొదటి స్థానంలో అమెరికా ఉండగా.. రెండో స్థానంలో చైనా ఉంది. ఈ రెండిటిని దాటి మొదటి స్థానంలో నిలిచే దిశగా భారత్ అడుగులు ముందుకు వేస్తోంది. అంతర్జాతీయ సంస్థలు కూడా భారత ఆర్థిక వ్యవస్థపై గట్టి నమ్మకంతో ఉన్నాయి. భారత గ్రోత్ రేట్ 2026లో 6.5కు చేరే అవకాశం ఉందని ప్రపంచ బ్యాంక్ చెబుతోంది. మూడీ అంచనా ప్రకారం.. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న జీ20 ఎకానమీ దేశంగా భారత్ నిలవనుంది. గ్రోత్ రేట్ 2026లో 6.4 శాతం.. 2027లో 6.5 శాతంగా ఉండనుంది. అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు భారత్ వృద్ధి అంచనాలను పెంచుతున్నాయి. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఎఓఈ) 2025 సంవత్సరానికి గాను భారత వృద్ధి రేటును 6.6 శాతంగా, 2026కి 6.2 శాతంగా అంచనా వేసింది. అలాగే సీఈసీడీ కూడా 2025లో 6.7 శాతం, 2026లో 6.2 శాతం వృద్ధి నమోదు అవుతుందని వెల్లడించింది. ఎస్ అండ్ పీ సంస్థ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 6.5 శాతం, వచ్చే ఏడాదిలో 6.7 శాతం వృద్ధి ఉంటుందని అంచనా వేస్తోంది. ఆసియా అభివృద్ధి బ్యాంక్ (ఁఈః) 2025కి తన అంచనాను పెంచుతూ 7.2 శాతం వృద్ధి ఉంటుందని చెప్పింది. ఇదిలా ఉండగా, దేశంలోని ప్రధాన ఆర్థిక సూచీలు సానుకూలంగానే ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ద్రవ్యోల్బణం అనుమతించిన కనిష్ట స్థాయికి దిగువన కొనసాగుతుండగా, నిరుద్యోగం క్రమంగా తగ్గుముఖం పడుతోందని, ఎగుమతులు కూడా స్థిరంగా మెరుగుపడుతున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. వాణిజ్య రంగానికి బలమైన రుణ ప్రవాహం కొనసాగుతుండటంతో ఆర్థిక పరిస్థితులు స్థిరంగా ఉన్నాయని, పట్టణ ప్రాంతాల్లో వినియోగం పెరుగుతుండటం వల్ల ఆర్థిక వృద్ధికి మరింత ఊతం లభిస్తోందని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# కదిరి, తణుకు, కొవ్వూరు మున్సిపాలిటీలకు ఏపీ సర్కార్ గుడ్ న్యూస్..!

ఏపీలో తాజాగా జిల్లాల విభజన, డివిజన్ల ఏర్పాటు, మార్పుచేర్పుల్ని పూర్తి చేసిన ప్రభుత్వం.. ఇవాళ మరో కీలక నిర్ణయం తీసు?కుంది. సత్యసాయి జిల్లాలోని కదిరి, పశ్చిమగోదావరి జిల్లా తణుకు, తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మున్సిపాలిటీలకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. గత రెండేళ్లలో ఆయా ఆదాయం, వ్యయాల్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆయా మున్సిపాలిటీలు కొత్త ఏడాదిలో మరింత అభివృద్ధి చెందేందుకు అవకాశం లభించింది. రాష్ట్రంలోని మూడు మున్సిపాలిటీలు కదిరి, తణుకు, కొవ్వూరు మున్సిపాలిటీలను అప్ గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం ఇవాళ ఆదేశాలు జారీ చేసింది. ఈ మూడు మున్సిపాలిటీల్లో ప్రస్తుతం గ్రేడ్ 1లో ఉన్న తణుకును సెలక్షన్ గ్రేడ్ కు పెంచారు. అలాగే స్పెషల్ గ్రేడ్ లో ఉన్న కదిరి మున్సిపాలిటీ హోదాను సెలక్షన్ గ్రేడ్ హోదాకు పెంచారు. అలాగే గ్రేడ్ 3లో ఉన్న కొవ్వూరు మున్సిపాలిటీ హోదాను గ్రేడ్ 1కు పెంచారు. కదిరి మున్సిపాలిటీలో గత రెండేళ్ల ఆదాయ, వ్యయాల్ని పరిగణనలోకి తీసుకుని హోదా పెంచారు. అలాగే 2002 నుంచి ఆదాయ, వ్యయాల ఆధారంగా తణుకు మున్సిపాలిటీ హోదా పెంచారు. వీటితో పాటు 2021 నుంచి ఉన్న ఆదాయ, వ్యయాల ఆధారంగా కొవ్వూరు మున్సిపాలిటీ గ్రేడ్ పెంచారు. ఈ మున్సిపాలిటీల హోదాల పెంపు ఇవాల్టి నుంచే అమల్లోకి రానుంది








2024 అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి.. కూటమి ప్రభుత్వం కొలువుతీరింది. చంద్రబాబు సారథ్యంలోని కొనసాగు తున్న ఈ ప్రభుత్వానికి ఈ ఏడాది అంటే.. 2025 బాగాకలిసివచ్చిందనేచెప్పాలి. డబుల్ ఇంజిన్ సర్కార్ కారణంగాఆంధ్రప్రదేశ్‌కుపెట్టుబడులు వెల్లువెత్తాయి. అలాగే వివిధ ప్రముఖ సంస్థలు సైతం రాష్ట్రంలో ఏర్పాటుకుక్యూ కట్టాయి.. కడుతున్నాయి. ఈ ఏడాది రాష్ట్రానికి భారీగా ప్రాజెక్టులు వచ్చాయి. స్వర్ణాంధ్ర విజన్2047లక్ష్యంతోముందుకు సాగుతున్న ఈప్రభు త్వ పారిశ్రామిక అభివృద్ధికి ఈ ఏడాది మైలురాయిగా నిలుస్తోందని చెప్పవచ్చు. రాజధాని అమరావతి ప్రాం తంలో సైతం వివిధ నిర్మాణాలు ఊపందుకు న్నాయి. దీంతో గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలోని పరిస్థి తులు.. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలోని నెలకొన్న పరిస్థితులనునిశితంగాపరిశీలిస్తే వాస్తవం ఏమిటన్నది అర్థమవు తుంది. సీఎంచంద్రబాబు,మంత్రులు నారాలోకేశ్,పి. నారా యణవివిధదేశాల్లో పర్యటించి..రాష్ట్రంలో పెట్టుబడి పెట్టే అవ కాశాలు వివరించిన విషయం విదితమే. అందువల్లే విశాఖలో నిర్వహించిన సీఐఐ భాగస్వామ్య సదస్సు సూపర్ సక్సెస్ అయింది. విశాఖపట్నంలో డేటా సెంటర్ ఏర్పాటు చేసేందుకు గూగుల్ సంస్థ ముందుకు వచ్చింది. దీంతో విశాఖపట్నం మాత్రమే కాదు.. రాష్ట్ర ముఖ చిత్రం మారనుంది. ఇక గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్ ఇన్ఫోటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్.. విశాఖపట్నంలో 1 గిగావాట్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా రూ. లక్షన్నర కోట్ల పెట్టుబడులు పెట్టనున్నారు.

## ప్రభుత్వం కీలక నిర్ణయం.. ఆ రెండు మున్సిపాలిటీల గ్రేడ్ పెంపు

రాష్ట్ర ప్రభుత్వం రెండు మున్సిపాలిటీల గ్రేడ్‌ను పెంచుతూ ఆదేశాలు జారీ చేసింది. శ్రీ సత్యసాయి జిల్లాలోని కదిరి మున్సిపాలిటీని స్పెషల్ గ్రేడ్ నుంచి సెలక్షన్ గ్రేడ్‌కు, తూర్పు గోదావరి జిల్లా కొవ్వూర్ మున్సిపాలిటీని గ్రేడ్3 నుంచి గ్రేడ్1కు పెంచింది. ఇవాల్టి నుంచే ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని ప్రభుత్వం తెలిపింది. రాష్ట్రంలో రెండు మున్సిపాలిటీల గ్రేడ్ పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. శ్రీ సత్యసాయి జిల్లాలోని కదిరి మున్సిపాలిటీ హోదా పెంచుతూ నోటిఫికేషన్ విడుదల చేసింది. స్పెషల్ గ్రేడ్‌లో ఉన్న కదిరి మున్సిపాలిటీ హోదాను సెలక్షన్ గ్రేడ్‌కు పెంచింది. గడిచిన రెండేళ్లలో మున్సిపాలిటీ ఆదాయ, వ్యయాలను పరిగణలోకి తీసుకుని హోదాను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. తూర్పు గోదావరి జిల్లా కొవ్వూర్ మున్సిపాలిటీ హోదా గ్రేడ్ 3 నుంచి గ్రేడ్ 1 కు పెంచింది. 2021 నుంచి వచ్చిన ఆదాయాన్ని పరిగణనలోకి తీసుకుని హోదా పెంపుతూ నిర్ణయం తీసుకుంది. ఇవాల్టి నుంచే మున్సిపాలిటీ గ్రేడ్ పెంపు అమల్లోకి వస్తుందని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది.








## శ్రీ లక్ష్మీనరసింహస్వామి (ఈరన్న) 2 సెంట్ల స్థలం ను విరాళంగా ఇచ్చిన బళ్లారి వాస్తవ్యులు..



విభారే న్యూస్ డిసెంబర్ 31 కౌతాళం..ఉరుకుంద శ్రీ లక్ష్మీనరసింహ ఈరన్న స్వామి వార్ల దేవస్థానమునకు బళ్లారి జిల్లా వాస్తవ్యులైన శ్రీమతి కమ్మర పుష్పలత భర్త కమ్మర అశోక్ కుమార్ వారు దేవస్థానం సమీపంలో గల 2 సెంట్లు స్థలం విరాళంగా ఇచ్చియున్నారు. శ్రీమతి కె.వాణి, డిప్యూటీ కమిషనర్/కార్యనిర్వహణాధికారి వారి సమక్షంలో వి.కుమారయ్య,సీనియర్ అసిస్టెంట్ వారికి పత్రాలు అందజేసియున్నారు.

## నేడు శ్రీ అయ్యప్పస్వామి పడిపూజ ఆహ్వానం..

విభారే న్యూస్ డిసెంబర్ 31 ఎమ్మిగనూరు..ఓం శ్రీ హరి హర సుతాయ నమః భక్తి శ్రద్ధలతో తెలియజేయునది ఏమనగా, స్థానిక శిల్పా ఎస్టేట్ లోని శ్రీ అయ్యప్పస్వామి దేవాలయం యందు 2026 జనవరి 1వ తేదీ (గురువారం) మకర విళక్కు (సన్నిధానంలో మకర జ్యోతి ఉత్సవాలు ప్రారంభం) సందర్భంగా ఉదయం 5గం.కు శ్రీ అయ్యప్పస్వామి వారికి పంచామృతాభిషేకం, సాయంత్రం 6 గంటల నుండి శ్రీ అయ్యప్పస్వామి వారి పడిపూజ భక్తి శ్రద్ధలతో నిర్వహించబడును.అయ్యప్పస్వామి మాల ధరించిన స్వాములు, భక్తులు అందరూ తప్పక హాజరైఈ పుణ్య కార్యంలో పాల్గొనిఅయ్యప్పస్వామి వారి అనుగ్రహానికి పాత్రులు కావలసిందిగావినమ్రంగా కోరుచున్నాము.కార్యక్రమం: పడిపూజ ? హారతి ? తీర్థ ప్రసాదం ? అల్పాహారం ఉండును.స్వామియే శరణం అయ్యప్ప..




## పదవి వీరమణ పొందిన ఎఆర్ హెడ్ కానిస్టేబుల్ ను సన్మానించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్..





విభారే న్యూస్ డిసెంబర్ 31 కర్నూలు జిల్లా ప్రతినిధి..సుధీర్ఘకాలం పోలీసుశాఖలో పని చేసి పోలీసు అధికారులు పదవి వీరమణ పొందడం అభినందనీయమని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు.ఆర్మ్డు రిజర్వుడు విభాగం లో పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ బి. శ్రీనివాసులు బుధవారం పదవి వీరమణ పొందారు. ఈ సంధర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఎఆర్ హెడ్ కానిస్టేబుల్ బి. శ్రీనివాసులు ను శాలువ,పూలమాలతో జిల్లా ఎస్పీ సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.కుటుంబాలతో సంతోషంగా గడపాలని,పదవివీరమణ పొందిన తర్వాత ఏమైనా సమస్యలుంటే నేరుగా జిల్లా ఎస్పీ ని సంప్రదించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, స్పెషల్ బ్రాంచ్ సిఐలు మధుసుధన్ రావు, కేశవరెడ్డి, ఆర్ ఐలు నారాయణ, జావేద్, ఆర్ ఎస్సై ప్రదీప్,పదవి వీరమణ పొందిన పోలీసు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## టీటీడీ ఎస్వీ విద్యాదాన ట్రస్ట్ కు రూ 1 కోటి విరాళం

తిరుమల ,టీటీడీ నిర్వహిస్తున్న ఎస్వీ విద్యాదాన ట్రస్ట్ కు రూ 1 కోటి విరాళం అందింది. విజ్ఞాన్స్ విద్యాసంస్థల అధినేత లావు రత్తయ్యచ క్యాంప్ కార్యాలయంలో చైర్మన్ బిఆర్ నాయుడుని కలిసి విరాళం డిడిని అందజేసారు. విజ్ఞాన్స్ సంస్థ తరపున విరాళం అందజేసిన దాతను చైర్మన్ అభినందించారు.

# సఖి సురక్షతో మహిళల ఆరోగ్య భద్రత--

### మంత్రి ఎన్ ఎమ్ డి ఫరూక్--



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 31:-నంద్యాల పట్టణంలోని ఎన్టీఆర్ షాదీ ఖానాలో సఖి సురక్ష మహిళల ఆరోగ్య కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంలో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో మహిళల ఆరోగ్య పరిరక్షణకు సఖి సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. 35 ఏళ్లు పైబడిన స్వయం సహాయక సంఘాల మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి రక్తపోటు, మధుమేహం, థైరాయిడ్, కొలెస్ట్రాల్, గుండె సంబంధిత వ్యాధులను ముందుగానే గుర్తిస్తున్నట్లు చెప్పారు. రక్తహీనత, విటమిన్, ప్రోటీన్ లోపాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని పేర్కొన్నారు.అలాగే రొమ్ము, గర్భాశయ, నోటి క్యాన్సర్ ముందస్తు నిర్ధారణ పరీక్షలు, మానసిక ఒత్తిడి, ఆందోళన సమస్యలకు కౌన్సెలింగ్ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా లబ్ధిదారులకు ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ కింద ఆరోగ్య కార్డులు, ఐదు లక్షల రూపాయల వరకు ఆరోగ్య బీమా కవరేజ్, టెలీ కన్సల్టేషన్ సదుపాయం కల్పిస్తున్నట్లు మంత్రి వివరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న, మెప్మా పీడీ వెంకటదాసు, సీఎంఎం విజయభాస్కర్ రెడ్డి, సంబంధిత అధికారులు, మహిళలు పాల్గొన్నారు.

# మున్సిపల్ కౌన్సిల్‌లో ఈఆటోలు, స్టాండింగ్ కౌన్సిల్ నియామకాల పై రగడ--




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 31--నంద్యాల పురపాలక సంఘం కౌన్సిల్ సమావేశం ఛైర్‌పర్సన్ మాబున్నిసా అధ్యక్షతన, మున్సిపల్ కమిషనర్ బి శేషన్న ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. అజెండాలోని 18 అంశాలను ప్రవేశపెట్టగా 16 అంశాలకు ఆమోదం లభించింది. రెండు అంశాలపై వైసీపీ, టిడిపి కౌన్సిలర్ల మధ్య తీవ్ర వాదోపవాదాలు జరగడంతో వాటిని ఛైర్‌పర్సన్ రద్దు చేశారు.ఈ?ఆటోల అంశంపై వైసీపీ కౌన్సిలర్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎలక్ట్రానిక్ ఆటోల ప్రవేశంతో ప్రజలపైనే పన్నుల భారం మోపే పరిస్థితి ఏర్పడుతోందని విమర్శించారు. గతంలో చెత్త పన్ను పేరుతో ప్రజలపై భారం మోపారని అప్పట్లో విమర్శించిన టిడిపి, ఇప్పుడు అదే తరహాలో ఈ?ఆటోల పేరుతో పన్నులు వసూలు చేయడం సరికాదని ఆరోపించారు. ఈ నిర్ణయాల వల్ల సామాన్య ప్రజలపై ఆర్థిక భారం పెరుగుతుందని పేర్కొంటూ, నిర్ణయాలను పునఃపరిశీలించాలని డిమాండ్ చేశారు. అనంతరం కౌన్సిలర్ దేశం సులోచన మాట్లాడుతూ కలెక్టరేట్ లో మరుగుదొడ్లు నిర్మాణానికి మున్సిపల్ నిధులు మంజూరు చేయడం సమంజసం కాదని పట్టణంలో గత రెండు మూడు సంవత్సరాల నుంచి పనులు చేసిన వారికి బిల్లులు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై మున్సిపల్ కమిషనర్ బి శేషన్న స్పందిస్తూ,



పట్టణ శుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జీవో నంబర్ 75 సూచిస్తోందన్నారు. ఆ జీవో ప్రకారమే నిర్ణయాలు తీసుకుంటున్నామని తెలిపారు. 001 కింద అత్యవసర పనులు, వాటర్ సప్లై, కోర్టు కేసులు ఉన్న అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రతి నెల మూడు కోట్ల రూపాయలకుపైగా ఖర్చు అవుతోందన్నారు. జీవో 75ను నిరాకరించే అధికారం తనకు లేదని స్పష్టం చేశారు.ఇదే సమావేశంలో మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ నియామకాల అంశంపై కూడా వివాదం తలెత్తింది. నంద్యాల అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ నుంచి దరఖాస్తులకు పబ్లిసిటీ ఇవ్వకుండానే కేవలం ఇద్దరి పేర్లను అజెండాలో పెట్టడాన్ని వైసీపీ కౌన్సిలర్లు తప్పుబట్టారు. ఈ అంశాన్నీ ఛైర్‌పర్సన్ రద్దు చేశారు.కుక్కల నియంత్రణ కార్యక్రమాల్లో భారీ అవినీతి జరుగుతోందని వైసీపీ, టిడిపి కౌన్సిలర్లు సభ దృష్టికి తీసుకొచ్చారు. కుక్కల కూని ఆపరేషన్లలో అక్రమాలు జరిగాయంటూ టిడిపి కౌన్సిలర్ ఖండే శ్యాంసుందర్ లాల్ ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలతో సభలో మరోసారి ఉద్రిక్త వాతావరణం నెలకొంది.కౌన్సిల్ సమావేశంలో ఈ అంశంపై వైసీపీ, టిడిపి కౌన్సిలర్లు ప్రశ్నలు లేవనెత్తగా, కమిషనర్ సమాధానం ఇవ్వడంతో కొంతసేపు చర్చ కొనసాగింది. ప్రజల ఆరోగ్యం, పట్టణ భద్రతను దృష్టిలో పెట్టుకుని కుక్కల నియంత్రణ కార్యక్రమాలు చేపడుతున్నామని, ఇందులో పారదర్శకత పాటిస్తున్నామని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు. మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న ఫోన్లకు పోలీసులే ఆశ--

### 662 మొబైళ్లు రికవరీ--

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 31-నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో 2025 సంవత్సరానికి రెండవ విడతగా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల రికవరీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాలు, జిల్లాల నుండి రికవరీ చేసిన 662 మొబైల్ ఫోన్లను బాధితులకు అప్పగించారు. వీటి విలువ సుమారు రూ. 1,22,47,500గా పోలీసులు తెలిపారు.ఈ ఏడాది నంద్యాల జిల్లాలో మొత్తం 1170 మొబైల్ ఫోన్లు రికవరీ చేయగా, వాటి మొత్తం విలువ సుమారు రూ. 2,06,29,000గా ఉంది. మొబైల్ ఫోన్లు తిరిగి లభించడంతో బాధితులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక, గోవా, తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని




విశాఖపట్టణం, తూర్పుగోదావరి, నెల్లూరు, గుంటూరు, కర్నూలు, కడప, అనంతపురం జిల్లాల నుంచి మొబైళ్లను గుర్తించి రికవరీ చేసినట్లు అధికారులు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, మొబైల్ ఫోన్ నేటి జీవితంలో కీలకమైందని, వ్యక్తిగత వివరాలు భద్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజల ఆస్తి రక్షణకు పోలీసులు ఎప్పుడూ కట్టుబడి ఉంటారని తెలిపారు.మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వారు సంబంధిత పోర్టల్‌లో వివరాలు నమోదు చేయాలని, లేదా పోలీసులు సూచించిన నంబర్‌కు సందేశం పంపి ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు.మొబైల్ రికవరీలో కృషి చేసిన సైబర్ నేరాల విభాగం సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# కొత్త ఏడాదికి ముందస్తు పెన్షన్ కానుక--

### 2.16 లక్షల మందికి రూ.92 కోట్ల ఎన్టీఆర్ భరోసా పంపిణీ--



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబరు 31 :-కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకుని జిల్లాలోని పెన్షన్‌దారులకు జనవరి నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఒక రోజు ముందుగానే డిసెంబరు 31న పంపిణీ చేసినట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి తెలిపారు.బుధవారం నంద్యాల పట్టణంలోని గోపాల్ నగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లను అందజేశారు. జిల్లాలో మొత్తం 2 లక్షల 16 వేల మంది పెన్షన్‌దారులకు రూ.92 కోట్ల మేర పెన్షన్ మొత్తాన్ని విజయవంతంగా పంపిణీ చేసినట్లు తెలిపారు.పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువుల ఆర్థిక భద్రతకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం ఉపయోగపడుతోందని తెలిపారు. పి4 కార్యక్రమంలో భాగంగా గోపాల్ నగర్‌కు చెందిన మూరబోయిన రామతులసమ్మను దత్తత తీసుకొని వారి సంక్షేమాన్ని పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.నూతన సంవత్సరం సందర్భంగా మూరబోయిన రామతులసమ్మకు రూ.4000 పెన్షన్‌తో పాటు పండ్లు, మిఠాయిల కిట్, మంచాన్ని జిల్లా కలెక్టర్ అందజేశారు. జిల్లాలోని ప్రజలు ఆనందంగా ఆరోగ్యంగా జీవించాలని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్నతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నంద్యాల జిల్లా 2025లో ప్రగతి పథం---

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 31 :-2025లో నంద్యాల జిల్లాలో అభివృద్ధి, ప్రజా సంక్షేమంలో గణనీయమైన ప్రగతి సాధించామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు.ప్రతి నెల ఒకటవ తేదీనే 97 శాతం వరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది అదనంగా 65 వేల హెక్టార్ల సాగు విస్తీర్ణం పెరిగిందని, చేపల ఉత్పత్తి 67 వేల మెట్రిక్ టన్నులకు చేరిందన్నారు.పరిశ్రమల రంగంలో రూ.78.87 కోట్ల పెట్టుబడితో 1,476 పరిశ్రమలు ఏర్పాటు చేసి 5,560 మందికి ఉపాధి కల్పించినట్లు తెలిపారు. 60 జాబ్ మేళాల ద్వారా 5,285 మందికి ఉద్యోగాలు అందాయని చెప్పారు.సోలార్, విండ్ విద్యుత్ ప్రాజెక్టులకు సుమారు 15 వేల ఎకరాల భూమి కేటాయించామని



తెలిపారు. జాతీయ రహదారుల భూసేకరణ పూర్తి చేసి, జిల్లా స్థాయిలో ఈ-ఆఫీస్‌ను పూర్తిస్థాయిలో అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.2026లో మరింత అభివృద్ధి లక్ష్యంగా జిల్లా యంత్రాంగం పనిచేస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లతో పేదలకు భద్రత--

### వైయస్సార్ నగర్‌లో పింఛన్ల పంపిణీ--

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 31-నంద్యాల పట్టణం వైయస్సార్ నగర్‌లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్సార్ నగర్ టీడీపీ పార్టీ ఇన్ చార్జ్ దేరెడ్డి శివనాగిరెడ్డి అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లను స్వయంగా అందజేశారు.వృద్ధులు, వికలాంగులు, విధవలు, నిరుపేద కుటుంబాలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఆర్థిక భరోసాగా నిలుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రతి అర్హుడికి పింఛన్ సకాలంలో అందేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ అవసరమని తెలిపారు.పింఛన్ అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ, ఈ సహాయం తమ జీవనానికి ఊరటనిస్తోందని చెప్పారు. స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**